శ్రీనయశతకము

13467

శ్రీజనార్దనస్వామినేనమః

శుభమస్తు, అవిఘ్నమస్తు

తనయ శతకము

క. శ్రీరాముని పదపద్మము
మారుతిభజియించినట్టు ♦ మరువక మది గో
దూరుజనార్దన దేవుని
చేరి నిరంతరము భజన ♦ జేయుము తనయా. 1

క. చాడీలు జెప్పబోవకు
మూడిగముల జేయబోకు ♦ ముర్వీస్థలిలో
కోడిగములాడబోకుము
కోదూరుజనార్దనేశు ♦ గొల్వుము తనయా. 2

క. వాల్మీకాదుల సుకవులఁ
బాల్మాలక నన్నపార్య ♦ ప్రభృతి సుకవులఁ
తాల్మిని కొనియాడిన నగు
కల్మి కవిత్వంబుజెప్ప ♦ గా నగు తనయా. ౩

క. ముద్దులకొమరులకును దగు
సుద్దులశతకంబు మదికి ♦ సొంపు దలిర్పన్
యొద్దికగా రచియించితి
తద్దయు భయభక్తిఁజదువ ♦ దగునో తనయా. 4

క. సంసారముపైఁబడినం
హింసాకరమగుచునుండు ♦ నెంతటిగుణికిన్
కంసారిపాదభజనము
సంసేవయొనర్చ నీవు ♦ చదువుము తనయా. 5

క. ఆటలకు జొరకుమెప్పుడు
బూటకముల బ్రొద్దుబుచ్చ ♦ బోకుము ధరలో
గూటనిడుసొమ్ము తల్లిని
మాటుపరచి దొంగిలించ ♦ మానుము తనయా. 6

క. కోట్లకొలది ధనమబ్బిన
చీట్లాటల నాడబోకు ♦ చీవాట్లగురా
పోట్లాట లాడబోకుము
వేట్లాటలు వేయవద్దు ♦ వినురా తనయా. 7

క. చెల్లాటలాడ కెప్పుడు
పిల్లలగుమిగూడి పిదప ♦ విపరీతముగన్
కల్లగిమాటలనాడిన
నల్లరివాడంద్రునిన్ను ♦ ననయము తనయా 8

క. అయ్యమ్మతో కలహించకు
నెయ్యమ్ముగ మెలగవలయు ♦ నీమిత్రులతో
దియ్యనిభక్ష్యంబులకున్
కయ్యంబులఁ జేయవలదు ♦ గదరా తనయా. 9

క. పనిముద్దుపాటముద్దను
జనవాక్యము మదినెఱంగి ♦ చదువరివగుచున్
పనితనము నేర్చుకున్నను
ఘనుడని నిను మెచ్చుకుంద్రు ♦ గదరా తనయా. 10

క. గారామును మరుగకుమీ
పోరాముల విూరి జేయ ♦ బోకుము బత్రిన్
శ్రీరాముని మరువకుమీ
వె రామము లేక పాటు ♦ బడుమీ తనయా. 11

క. ఇంటను లేనివియున్నవి
కంటికిఁ గనబడినవెల్ల ♦ గావలెనని పెం
తంటాలఁ బెట్టబోకుము
తుంటరియన బరగుదీవు ♦ తుద కిలఁ దనయా. 12

క. జుట్టువిరబోసి తిరగకు
గుట్టెప్పుడు వెల్లడించ ♦ కుము బల్ రట్టా
పట్టినపట్టును నేతుద
ముట్టించెద ననుట గొప్ప ♦ ముప్పగు తనయా. 13

క. పొగచుట్టద్రావనోటఁ
పొగగ్రమ్మిమి యూటయూరు ♦ బోరెండును తా
నెగటగు పెద్దలకును సభ
మొగమెత్తగపరువుచెడును ♦ ముద్దులతనయా. 14

క. అప్పులుదొరకుగదా యని
పప్పులనప్పచ్చిలడ్లు ♦ భక్షించగ నా
యుప్పేకుప్పలుగ బెరిగి
ముప్పుననే ముంచివేయు ♦ ముద్దులతనయా 15

క. జూదంబునాడితేనియు
వాదం బుదయించి యుభయ ♦ వాదుల కాపై
ఖేదంబుగల్గి తదుపరి
ఖేదంబయి తుదకు పెద్ద ♦ కీడగు దనయా. 16

క. క్షణమైన గడపిపుచ్చక
గుణయుతముగ చదువవలయు ♦ గురువులయొద్దన్
కణమైన విడచిపుచ్చక
గణియింపగ వలయుధనము ♦ గదరా తనయా 17

క. నూతనమగువస్త్రంబున
భాతిగరంగద్దినట్టు ♦ బాల్యమునందే
ఖ్యాతిగవిద్యాభ్యాసము
చేతనుచేతనుడు శుభము ♦ జెందును తనయా. 18

క. జీర్ణాంబరమునకు సా
వర్ణాంబువునూదుగాక ♦ వన్నెపొసగునే
పూర్ణదయముదుసలికి దగ
వర్ణక్రమమూదిజెప్ప ♦ వచ్చునె తనయా 1

క. తరిదప్పి సేయుకార్యము
నెరవేరక చెడు గడింది ♦ నేర్పరికైనం
తరినెరిగి చేయుకార్యము
పరిపూర్ణముగాఫలించు ♦ వసుధనుతనయా. 20

క. ముద్దులకొమరుండైనం
బ్రొద్దెక్కినదాక నిదుర ♦ బొందినవానిం
మొద్దందురు గద్దందురు
వద్దందురు పనికి రద్ది ♦ వదురతనయా. 21

క. వేకువజామునలేచి వి
వేకముతోపూర్వపాఠ ♦ బృందంబుల జీ
కాకొందక వల్లించియు
ప్రాకటను పరీక్షనివ్వ ♦ వలయును తనయా. 22

క. భూషలుదాల్చగవచ్చును
వేషంబులువేయవచ్చు ♦ వివిధంబులుగా
భాషావిచక్షణత్వము
నీపాధిపుడగుట గొప్ప ♦ నేర్పర తనయా. 23

క. నానాశాస్త్రములజదువ
జ్ఞానంబిసుమంతయైన ♦ గలుగనిచో యా
నానాశాస్త్రాభ్యాసము
నానార్థనిరర్థకంబు ♦ నగురా తనయా. 24

క. నీతోజదివెడుబాలుర
నీతోటిసమానముగను ♦ నిర్ణీతుడవై
చేతోమోదముజేసిన
ఖ్యాతిఁగనవచ్చు సుఖము ♦ గల్గును తనయా. 25

క. ఎక్కడవిద్యాగమమును
నెక్కడవిత్తాగమంబు ♦ నెక్కడసుఖముఁ
జక్కంబడదొకదినముఁ
నక్కడనివసించగూడ ♦ దరయగ తనయా. 26

క. విద్యయొసంగినవానిని
సద్యస్కాలప్రదాత్ము ♦ సత్కవివర్యుఁ
తథ్యములుబలుకుఁ వానిని
హృద్యంబొనరించుచుండు ♦ మెప్పుడు తనయా. 27

క. ఉపనయనమొసగువానిని
ఉపదేశంబిచ్చువాని ♦ యుద్వాహంబున్
కృపగల్గి చేయువానిని
సుపతినిమరువంగరాదు ♦ శుభములు తనయా. 28

క. చేసిన మేలునుమరచిన
వానిగమనుపూరుషాళి ♦ వంచనజేయన్
దోసమతని యమదూతలు
గాసిలగా నరకమందు ♦ గాల్తురు తనయా. 29

క. గురుజనముల నిందించకు
పొరుగిరుగుల వారితోడ ♦ పోరాడకుమీ
పరుసములబల్కకుండుమి
సరసవచోవృత్తిగొనుమి ♦ సభలను తనయా. 30

క. పరిణయముగాకమునుపే
పరిపాటిగ శాస్త్రసమితి ♦ పఠియించవలెన్
పరిణయమగుతర్వాతను
పరికించగ చదువవీలు ♦ పడదుర తనయా. 31

క. అత్తింటివారొసంగిన
విత్తంబుల జూచి విఱ్ఱ ♦ వీగకు మది నా
యుత్తముగ భ్రాతృవరులను
మొత్తముగా గలసి తిరుగ ♦ ముద్దగు తనయా. 32

క. భావంబందున నెప్పుడు
దైవంబే తోడటంచు ♦ ధైర్యము చేతన్
చేవలసినపని జేసిన
కావలసిన కార్యమగును ♦ గదరా తనయా. 33

క. మర్యాద నొసగి పరులకు
మర్యాదను దెచ్చుకొనుము ♦ మార్మసలక నీ
వార్యానుసరణి దిరుగుము
ధైర్యం బావంత విడకు ♦ తగదది తనయా. 34

క. యత్నము జేయగవలయును
నూత్నంబగు వస్తుతతి న ♦ నూనత గనగన్
యత్నము జేయక దేవు బ్ర
యత్నంబని యూరకుంట ♦ యగడగు తనయా. 35

క. నవరత్నంబులధామము
నవనిధులకు గాపురంబు ♦ నానార్థల స
న్నివసనము భరతఖండము
నవహిత మతిదెలుసుకొనియు ♦ నడుపుము తనయా. 36

క. సంజీవిన్యాద్యోషధ
సంజననము సకల జంతు ♦ జాలంబునకుఁ
సంజీవనదమ్మది జన
రంజన మీ భరతఖండ ♦ రాజ్యము తనయా. 37

క. ఈశునిపై భక్తి సకల
దేశీయులపైని రక్తి ♦ స్థిరసుగుణసమా
వేశాసక్తియుగల ను
ద్దేశముతో సంచరించు ♦ తిరముగ తనయా. 38

క. ధనమెంతగల్గియుండిన
మనమున నుప్పొంగ నతని ♦ మర్యాద చెడుఁ
జను లవమానింతురు చుల
కనగనుగనజూతు రెల్ల ♦ కాలము తనయా. 39

క. ధనమున్నందుకుఁ గొప్పగు
గొనమేమియు లేకయున్న ♦ గొడవ్రులబడు నా
తనిధనరూపపిశాచము
మౌనమున నెఱియంగ జేయు ♦ మరిమరి తనయా. 40

క. ఘనపైశాచముగల్గిన
తనవారిని బాధపెట్టు ♦ ధనపైశాచం
బనయము గృహాజనులందర
మునుముట్టగ వేచుచుండు ♦ బోభువిఁ దనయా. 41

క. నినుజను లొగిగొనియాడిన
వినియుబ్బకు మనమునందు ♦ వినతుడవై సత్
వినయవిధేయుడవై భువి
మనగాంచుటయే కడింది ♦ మంచిది తనయా. 42

క. దుష్టునిదూరస్థునిగా
శిష్టునినికటస్థుగాను ♦ జేసినడువుమీ
కష్టముగుపనికిబోవకు
మిష్టాపూర్తులనుగొనుస ♦ మిష్టిని తనయా. 43

క. శ్రీకరముగల్గినప్పుడు
ప్రాకటముగ జేయవలయు ♦ పరమప్రీతిన్
లోకోపకార మెప్పుడు
శ్రీకరమున కదియు మంచి ♦ స్థితియగు తనయా. 44

క. దరహాసముతో నైనను
పరిహాస మొనర్పరాదు ♦ పరికింపంగన్
సిరి చేకూరినగాకను
పరువును పోవిడువవలదు ♦ వలదుర తనయా. 45

క. పరునిగుణం బణువైనను
సరసముగా సన్నుతింప ♦ సద్గుణముగురా
పరదుర్గుణంబు లెప్పుడు
నణువైనను నెన్నబోకు ♦ మవనిని తనయా. 46

క. నష్టములుగల్గుగాకను
కష్టంబులు పైకి పైకి ♦ గ్రమ్మినగాకన్
దుష్టత్వము మది నిడకుము
శిష్టత్వము వదలవలదు ♦ స్థిరముగ తనయా. 47

క. చెల్లనిమాటలనాడకు
మెల్లనిపని పెట్టుకొనకు ♦ మెప్పుగ నతిథిన్
మళ్ళిమళ్ళిత్రిప్పక
నెల్లియనక శక్తికొలది ♦ నీగుము తనయా. 48

క. స్వజనముపై దాక్షిణ్యము
సుజనులపై భక్తిశ్రద్ధ ♦ జొన్పుము మదిలో
కుజనముపై పరుసమునవి
భజనముసోదరులతోటి ♦ బనుపుము తనయా. 49

క. సిరియెంతగల్గుగాకను
పెరవారిని మనసునైన ♦ బెదరించకుమీ
మరుగునకు జేరువానిని
గురుదయతో బ్రోవనీకు ♦ గొప్పగుతనయా. 50

క. తనకంటె నెక్కుడుగజను
ధనవంతులగన నసూయ ♦ తగనుండకుమీ
మనమున సంతోషించుము
ధనమూలము కాదె జగతి ♦ దనరగ దనయా. 51

క. దుర్వ్యయముజేయబోకుము
దుర్వ్యవసాయంబుచేత ♦ దుఃఖమువచ్చుం
దుర్వ్యసనంబులుమానుము
నిర్వ్యాపారంబుతగదు ♦ నీకును తనయా. 52

క. పరునికిగలసుగుణంబును
పరమాణువునైనగాని ♦ పర్వతమువలెన్
మరిమరియెన్నగదగురా
పరదుష్టగుణంబునెంచ ♦ వద్దుర తనయా. 53

క. పరుడొక డుపకృతిజేసిన
నిరతముమరువంగరాదు ♦ నెనరుంచవలెన్
కరుణారసమునువిడువకు
పరభూతగణంబుపైని ♦ వసుధను తనయా. 54

క. సరివారితోటిస్నేహము
సురుచిరముగ జేయవలయు ♦ సుశ్లోకుడవై
పరహింసగోరబోకుము
పరుని మనంబెరిగినడవ ♦ వలయును తనయా. 55

క. వగవకు దారిద్ర్యమునకు
నెగరకు సిరిగలదటంచు ♦ నెవ్వరిపై కిన్
పొగరున బోవకు మెప్పుడు
పగరకు మనసీయబోకు ♦ వసుధను తనయా. 56

క. నీచునకు నెంత జెప్పిన
దోచదుగా మదికి నెపుడు ♦ దొడ్డగుణంబుల్
కాచంబుగరగిబోసిన
రోచిష్టమణిత్వ మగునె ♦ రూఢిగ తనయా. 57

క. గాజుపొడిపచ్చరూపే
బేజారుమనుష్యులెల్ల ♦ పెద్దలరూపే
బాజారుననిడ దెలియును
బేజారుగుణంబులెల్ల ♦ వినరా తనయా. 58

క. ఎరిగినమనుజుడొనర్చిన
తెరుగున నడవంగవలె త ♦ దితర జనంబుల్
పొరపాటు వచ్చెనేనియు
తిరముగ దిద్దించుకొమ్ము ♦ తేకువ తనయా. 59

క. వ్యాజ్యంబులనంగా పర
భోజ్యంబులనంగ నెపుడు ♦ పోతగదు సుమీ
యిజ్యంబులనగ దేవుని
పూజ్యంబులనంగ నెపుడు ♦ పోవుము తనయా. 60

క. ఇలఁజింతించగ నెప్పుడు
గలకాలము కలియుగంపు ♦ కాలంబయ్యెన్
కలకాలముగా నెరుగుము
కలకాలంబైనగాని ♦ కలుములు తనయా. 61

క. నిలువగ జేసిన మనమును
నిలువుగ జేయుదువు ధనము ♦ నిలయమునందున్
తెలియక జేసిన మనమున
తెలియకపోవుదువు మనము ♦ తెలియర తనయా. 62

క. ఏలినవానిన్ నీకున్
మేలొనరగ జేయువాని ♦ నీకంటెకడున్
మేలౌవానిగ జూడుము
మేలునుమరువంగరాదు ♦ మేలిల తనయా 63

క. బలవంతుఁడైనగానీ
పలువురతో నెదురుదిరుగ ♦ బాధానుగదా
బలహీనుఁడైనగానీ
పలువురలోఁగలయ బాగు ♦ పడురా తనయా. 64

క. మాయోపాయు లనేకుల
నాయత్తత జేరుకంటె ♦ న్యాయాన్వితుఁడై
న్యాయుండొక్కఁడె చాలును
వేమేలను బాగుపడగ ♦ వినరా తనయా. 65

క. చక్కనిరూపముగల్గిన
నెక్కుడుగుణముండదేని ♦ వృధయౌనుగదా
చక్కనగు మేడిపండులు
పక్కనపగలంగ క్రిములు ♦ వచ్చును తనయా. 66

క. పరభాధగలుగ జేయుట
ధరఁబాపప్రాప్తికొరకు ♦ ధర్మాత్ముండై
పరునికినుపకృతి జేయుట
వరపుణ్యప్రాప్తికొరకు ♦ వరలగ తనయా. 67

క. క్షేత్రముగని బీజమునిడు
పాత్రముగ నిదానధర్మ ♦ పరుడవుగమ్మా
నేత్రమునజూడ నిజమది
సూత్రముచేగూర్చవలెను ♦ శ్లోకముతనయా. 68

క. అధికారముగలిగియుతా
బ్రధితగుణప్రకరమూని ♦ ప్రబలనిచోన
త్యధిపుడయివెలయుకంటెను
విధవైయుండుటయెమేలు ♦ విధమాతనయా. 69

క. గతమునకు వగవకుండుము
హితమతివై సంచరించు ♦ మిల ప్రాణులకున్
మితభోజ్యుడవై యుండుము
మితభాషిత్వమున మెలగ ♦ మేలగు తనయా. 70

క. వనజోదరు పదభజనము
జననీజనకార్చనమును ♦ సజ్జన సంసే
వనమును గురుపూజనమును
దినదినమును సల్పవలయు ♦ తిరముగ తనయా. 71

క. పరధర్మపాలనము నిజ
వర ధర్మగుణద్వయంబు ♦ పాపమనక నా
పరధర్మ మపహరించిన
వరనిజధర్మంబు చెడును ♦ వసుమతి తనయా. 72

క. మాసినవలువల గట్టకు
పాసిన యన్నంబు దినకు ♦ పరభామలతో
హాసంబైనను జేయకు
వేసంబులు వేయవలదు ♦ వినురా తనయా. 73

క. ఉద్యోగంబును ధనమును
విద్యయు బంధువు ప్రశస్త ♦ విదితత్వంబుల్
హృద్యానవద్యబుద్ధికి
నుద్యమమున నైనబోల ♦ వుత్తమతనయా. 47

క. దైవమె ద్విజులకు నగ్నియు
దైవము ముని హృదయమందు ♦ తనుబుధులకున్
దైవము ప్రతిమారూపుడు
దైవమె యంతట సమాన ♦ దర్శని తనయా. 75

క. జగములు పదునాల్గింటికి
భగవంతుం డొకడు సుమ్ము ♦ పరికింపంగా
నగమున బరమాణువునను
సుగమంబుగ నిండియుండు ♦ సురుచిరతనయా. 76

క. నారాయణుడని హరుడని
యారూఢిగ బ్రహ్మయనగ ♦ నాయొక దేవుం
డేరీతి గొలుచువారికి
నారీతిగ నుండుటందు ♦ రాస్యులు తనయా. 77

క. దైవవశము జగమఖిలము
దైవముమంత్రమున వశము ♦ తన్మంత్రము భూ
దేవాధీనము బ్రాహ్మణు
నావిష్ణువు నాకు దేవు ♦ డనె నటతనయా. 78

క. శ్రుత్యానుసారణంబగు
స్మృత్యర్థోక్తులననమ్మి ♦ స్థిరచిత్తుడవై
సత్యంబు బలుకు మెప్పుడు
నిత్యము ధర్మముగ నడుపు ♦ నేర్పున తనయా. 79

క. పెక్కులుశాస్త్రములున్నవి
తక్కువకాలంబు చదువ ♦ తద్విఘ్నంబుల్
మిక్కిలియెక్కువగలవా
వాక్కులసారాంశమెరుగ ♦ వలయును తనయా. 80

క. స్మృతిశ్రుతిఋషివరమతులా
తతభిన్నములందనుసార ♦ ధర్మమెరుగుమీ
క్షితిహంసమోటుల సలిలమి
ళితదుగ్ధములానునట్టి ♦ లీలను తనయా. 81

క. పలుకుముసత్యము ప్రియమును
పలుకకుమప్రియపు సత్య ♦ వాక్యముధరణిన్
పలుకకుమనృతప్రియమును
తొలిధర్మంబిదికరంబు ♦ దొడ్డదితనయా. 82

క. ఆయముమిక్కిలిగల్గిన
హేయములగు పనులుజేయ ♦ కెప్పుడుమదిలో
న్యాయముగ నడువ నాయా
దాయముసంపత్ప్రసిద్ధి ♦ దాయము తనయా. 83

క. కరమునకు పాత్రదానము
శిరమున శ్రీహరిమనస్సు ♦ జిహ్వకుసత్యం
బరయగ శ్రుతమును చెవికిని
స్థిరముగ భూషణములివి ప్ర ♦ సిద్ధము తనయా. 84

క. స్వర్ణాభరణముకంటెను
వర్ణాభరణంబు గొప్ప ♦ వానికి నెచ్చో
పూర్ణమగువిద్య దానఁ
వర్ణమునకు వన్నెయదియె ♦ ప్రబలము తనయా. 85

క. ధవళాంబరమునదేహము
భువివాక్యార్థమున నోరు ♦ బుద్ధిసుగుణతఁ
కవిలిఖితంబగుపద్యము
సువినయమగునట్టివిద్య ♦ శుభమగు తనయా. 86

క. సిరిగలిగిన సమయంబున
మురిపెంబున తక్కువద్దు ♦ మునురారాజే
యరిధికారముజేయగ
నరిగియు భంగంబునొందె ♦ యడవిని తనయా. 87

క. ఇడుములుగలకాలంబున
తడబడకుము మనమునందు ♦ ధైర్యంబెపుడున్
విడువకుము విడచితిరిగిన
విడచినచేజారుగుండ ♦ విధమగుతనయా. 88

క. సంపాదనగలిగెడుతరి
నింపాదిగనుండవలయు ♦ నేర్పుదలిర్పన్
వంపైనపనినిజేయకు
చంపదగిన శత్రునైన ♦ సతతముతనయా. 89

క. దుష్టుడె శత్రుడుసుమ్మీ
శిష్టుడె సద్బంధువెపుడు ♦ చింతించగ నీ
సృష్టినిగల జనములలో
దుష్టుడు బిడ్డయినద్రోయు ♦ దూరము తనయా. 90

క. వక్రంబైననురూపము
సక్రమమగు వర్తనమున ♦ సంపూజ్యంబౌ
వక్రమమగువీణాత్రి
విక్రముగీర్తనలబూజ్య ♦ విధమమెతనయా. 91

క. రూపరియైనవస్తువు
పాపమునకు వెరువడేని ♦ వర్జించుసుమీ
రూపమున మేడిపండుల
దీపోద్ధతమైనవాని ♦ తిందురె తనయా. 92

క. బీదలసాదలపై పర
మాదరముగనుండు మెప్పు ♦ డంగవిహీనుం
మేదురముగ దయజూడుము
మేదిని సురభక్తియుక్తి ♦ మెలగుము తనయా. 93

క. రారాజు బిడ్డడైనను
నేరములన్ జేసితేని ♦ నిందింతురు తా
రారాజరాజసుతుల
నేరములన్ మద్దులైరి ♦ నిజమది తనయా. 94

క. క్షీరాబ్ధిశాయిహరిత
క్షీరంబులగానక గొల్ల ♦ క్షీరంబులనున్
జూరిన తీరున దీనిని
సారాగమవిదుల గొల్తు ♦ జవిగొన తనయా. 95

తెనాలి, భారతీ ప్రెస్సందు ముద్రితము—1940